# ఉద్యోగం మరోకష్టం!

'ఉద్యోగం పురుషలక్షణం అనే నానుడి, అహంభావంతో ఆనాడు పురుషుడే పెట్టుకునుంటాడు. అక్కడికి ఉద్యోగం చేసే అర్హత ఒక్క పురుషుడికే వున్నట్టూ, స్త్రీ అందుకు అర్హురాలు కానట్టు! నిజానికి విద్యకు నోచుకోలేని స్త్రీకి ఉద్యోగం చేసే అర్హతా, అవకాశమూ ఎక్కడినుంచొస్తుంది? ఈ రోజున ఆడది అన్ని రకాల విద్యలనూ ఆరితేరి, సాంకేతిక విద్యలో కూడా నేనూ వున్నానూ అని చెప్పుకోవడమే కాకుండా, మెప్పు పొందుతూన్నది! అంతేకాక కొన్ని ఉద్యోగాలకి స్త్రీలే అర్హులు అని కూడా అనిపించుకుంటున్నారు. దాంతో 'ఉద్యోగం పురుషలక్షణం' అన్న అహంభావి మగాడు అబో దిబో మొత్తుకుంటున్నాడు, మాట నిలబెట్టుకోవడానికి! హేండ్ బ్యాగ్‌ని సోఫామీద విసురుగా కొట్టి కూర్చుంది అలసిపోయిన దానిలా మృదుల!

"ఏమిటే నీగోల? మళ్లీ ఏమైందీ? ఇవ్వాళెవరితో తగాదా పెట్టుకున్నావ్? అయినా నీకెందుకే ఈ బెడద? నీ పనేదో నువ్వు చూసుకోక! అక్కడికి నువ్వేదో స్త్రీజనోద్ధరణ కంకణం కట్టుకుని, 'నారీసుధార్' ఏదో స్థాపించనున్నట్టు!" అంది శ్రావణి తాపీగా, మృదులని మందలిస్తూ!" అదికాదే! ఇవ్వాళ ఏం జరిగిందో తెలుసా? మన క్లాసులో వుండేవాడే నీగ్రో శ్రీనివాస్... అవును! మన ఎస్. శ్రీనివాస్‌కీ అతనికీ తేడా తెలీడానికి ఇతని రంగునీ, ఆ వుంగరాల జుట్టునీ చూసి నీగ్రో శ్రీనివాసన్న పేరు మనమే పెట్టాం... అంది శ్రావణి.

అదే! అతను ఎంత పొగరుగా వుండేవాడు! మనకి ఎక్కువ మార్కులొచ్చినప్పుడల్లా ఎన్ని మార్కులొస్తే ఏమిటి రుబ్బురోలో, అప్పడాల కర్రో తిప్పుడూ వంటింట్లో కూర్చోవలసిందేగా అనేవాడు గుర్తుందా? వాడు మా ఆఫీసులో మొన్నపడ్డ కార్ల్ ఇంటర్‌వ్యూకి వచ్చాడు. అక్కడ ఇంటర్‌వ్యూలు తీసుకుంటూన్న నన్ను చూసి ఎంత ఖంగుతిన్నాడనుకున్నావ్?"

"పాపం!" అంది శ్రావణి!

"పాపం లేదూ పుణ్యంలేదూ! నేనేమడిగానో తెలుసా? ఉద్యోగం పురుష లక్షణమా? స్త్రీ లక్షణమా?' అని. కంగారుగా నోరుతెరిచి గుడ్లప్పగించాడు చవట సన్నాసి" అంది మృదుల.

శ్రావణికి జాలేసింది. తన కొలీగ్ సుబ్బారాయుడు జ్ఞాపకం వొచ్చాడు. మేడమ్! ఏ ఇంటర్వ్యూకి వెళ్లినా, ఆ ఉద్యోగం రెకమండేషన్ లేక రాకపోవడమో, లంచాలు గుమ్మరించ లేకపోవడంవల్ల ఆ అవకాశంవ తనదాకా రాకుండా పోవడమో జరిగిందట! అతని చెల్లెళ్లు ముగ్గురికీ తలో చోటా ఉద్యోగాలొచ్చేశాయి. వాళ్లింట్లో వాళ్ల అమ్మగారూ నాన్నగారూ కూడా అందరిలాగా అతణ్ణొక పనికి మాలిన వాడికింద జమకట్టి దెప్పుతూ వుండేవారట. దానికి తోడు వాళ్ల నాన్నగారు, లాయరట. ఇతణ్ణి కూడా తన అడుగుజాడల్లో నడపడానికి 'లా' చదవమంటే చదవనన్నాట్ట సుబ్బారాయుడు. ఇంజనీరింగ్ చేద్దామంటే లెక్కలు రాలేదుట. మెడిసిన్ లో సీటురాలేదు. తన కొడుకు కనీసం తనంతటి వాడైనా అయ్యాడని గొప్పగా చెప్పుకోవాలని ఉబలాటపడ్డ అతని కోర్కె తీరకపోగా, అసలు ఏ ఉద్యోగమూ రాక తిరుగుతూన్న కొడుకు గురించి చాలా బాధపడిపోయాట్ట అతగాడు. తండ్రిబాధ చూడలేక, తన అసమర్ధతకి తనని తానే నిందించుకుంటూ పిచ్చివాడిలా కనిపించిన ప్రతి ప్రకటనకీ అప్లైచేసి అతికష్టం మీద ఈ ఆఫీసులో చేరాట్ట. అతని అనుభవాలు చెబుతూ, ఉద్యోగంలేని ఆ సమయంలో అందరూ అతణ్ణి ఎంత చులకనగా చూశారో, చివరికి కొందరు స్నేహితులు కూడా ఎలా తనని నిరసనగా చూసేవారో చెప్పి బాధపడ్డాడు సుబ్బారాయుడు.

"ఏమిటే అంత సుదీర్ఘంగా ఆలోచిస్తున్నావ్? నీ జాలిగుండె కరిగి నీరై ప్రవహిస్తోందా నీగ్రో శ్రీనివాస్ విషయం విన్నాక!" అంది వ్యగ్యంగా నవ్వుతూ మృదుల!

"మగవాడి జీవితం కష్టమేనే! అహంభావంతో అనుకున్నా, ఏంచేసినా, ప్రతిది ఒక ప్రిస్టేజ్ లా తయారయింది మగాడికి. ఆడపిల్ల ఈ రోజున అన్ని రంగాల్లోనూ వెలిగిపోతోంది, అందిన అవకాశాన్నల్లా పొందుతూ మగాడు ఆడపిల్లల్లా చదవలేకపోతున్నాడు. తన ఆధిక్యతని చూపుకోలేక పోతున్నాడు. దాంతో

కాంప్లెక్సులో సతమతమైపోతున్నాడు. దాంపత్యంలో కూడా భార్య తనకంటే పెద్ద ఉద్యోగంలో వున్నా, తనకన్నా ఎక్కువగా చదువుకున్నా, భరించలేక మౌనంగా బాధపడుతున్నాడు. ఐ... పిటీ... హిమ్! అంది.

"పోవే మృదులా! యుగాల తరబడి ఆడది అబలగా వంటి ఇంటి కుందేలుగా మగ్గిపోవడం న్యాయమేనా? విధవగా, సహగమనానికి సతిగా, అంగడి బొమ్మగా బతుకునీడ్చడం న్యాయమేనా? అందుకే ఈ రోజు ఇంటర్వ్యూలో నీగ్రో శ్రీనివాస్‌ని కాక, ఒకమ్మాయిని సెలక్టు చేశాను అంతే!" అంది మృదుల. సంతోషంగా!

నిట్టూర్చింది శ్రావణి. 'ఈ ప్రపంచంలో ఎప్పుడూ ఒక్కరు ఎక్కువ, ఒకరు తక్కువా తప్ప సిసలైన సమానత్వం వుండదేమో! నని ఆలోచించుకుంటూ!

ఆ రాత్రి నీగ్రో శ్రీనివాస్‌కి ఉత్తరం ఉద్యోగాలు కావు. స్వయంగా ఏదైనా సంస్థని నెలకొల్పుకోవచ్చు. కాటేజీ ఇండస్ట్రీ పెట్టుకోవచ్చు! ఏ వ్యాపకమైనా, అది ఉద్యోగమే! ఈ రోజున ఉద్యోగాలు పురుష లక్షణమూ కాదు స్త్రీ లక్షణమూ కాదు. మానవలక్షణం! అవసరం! అంటూ. ★